సమస్యలపై 'కడా' ప్రత్యేకాధికారికి వినతి

వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సూర్యానాయక్

బొంరాస్‌పేట, జనవరి 24: కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యా నాయక్ బుధవారం కడా ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నియో జక వర్గానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అం దించాలని, కొడంగల్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పాలని, వృద్ధాశ్రమం ఏర్పాటు చే యాలని, డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపా ధ్యాయుల కొరత తీర్చాలని, బొంరాస్ పేట కు జూనియర్ కళాశాలను మంజూరు చేయాలనే 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన వెంకట్‌రెడ్డి అందజేశారు.

108 వాహనం తనిఖీ

కులకచర్ల, జనవరి 24 : కులకచర్లలో 108 వాహనాన్ని ప్రోగ్రామ్ మేనేజర్ పాపయ్య తనిఖీ చేశారు. బుధవారం కులకచర్ల మం డల కేంద్రంలో 108ని తనిఖీ చేసిన ఆయన 108లో ఉన్న పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయా, అందులో ఉన్న మెడిసిన్ వాడుకలో ఉన్నదా తేదీ దాటిందా అనే విష యాన్ని తనిఖీ చేశారు. క్షతగాత్రులు 108కి సమాచారం ఇచ్చిన వెంటనే అం బులెన్స్ బయలు దేరాలని ఎలాంటి పొరపాట్లు చేయకూడదని సిబ్బందికి సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కార్యక్రమంలో ఈఎంఈ విఘ్నేశ్వర్, ఈఎం టీ నరేశ్, పైలెట్ నర్సింహులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

మర్పల్లి, జనవరి 24: మండల పరిధిలోని పట్లూర్ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన పట్లూర్‌తండాలో జముక బాయి అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం రాత్రి మృతి చెందింది.ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మ న్ కొండల్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ. ఐదు వేలు పంపగా బుధవారం ఎంపీటీసీ స్వప్న సురేశ్ అందజేశారు.ఈ కార్యక్రమం లో గోవర్ధన్, పరశురాం, తుమ్మలపల్లి సు రేశ్, ఖాసినాథ్, దేవయ్య, సతీష్ తండా వాసులు పాల్గొన్నారు..

దోమ: మండల పరిధిలోని గుండాల గ్రా మానికి చెందిన ఎర్ర చెన్నయ్య(56) అనా రోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించాడు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

రెండు ఇండ్లలో చోరీ

వికారాబాద్, జనవరి 24 : రెండు ఇండ్లలో చోరీ జరిగన ఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసు కుం ది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణంలోని పాత గంజ్ కాలనీలో రెండు ఇండ్లల్లో మం గళవారం రాత్రి దొంగలు పడ్డారు. 10 తులాల వెండి, కొంత డబ్బులు, బంగారం పోయినట్లు తెలిపారు. బుధవారం బాధి తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్పీని కలిసిన ఎస్సైలు

వికారాబాద్, జనవరి 24 : బొంరాస్‌పేట, దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లలో ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన రావుఫ్, శ్రీశైలంలు బుధవారం జిల్లా ఎస్పీ కార్యా లయంలో ఎస్పీ కోటిరెడ్డిని కలిశారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

శంకర్‌పల్లి జనవరి24: గ్రామాభివృద్ధికి నిరం తరం కృషి చేస్తానని మోకిల గ్రామ సర్పంచ్ సుమిత్రా మోహన్‌రెడ్డి అన్నారు. బుధ వారం గ్రామ పంచాయితీ కార్యాల యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 5 సం వత్సరాల కాలంలో గ్రామంలో చాలా వర కు అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నా రు.సమస్యలుంటే తన దృష్టికి తీసు కువస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్య క్రమం లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికా రులు గీత, నాగభూషణం పాల్గొన్నారు.

ఇంటికి మహాలక్ష్మి ఆడపిల్ల

◆ వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి ◆ ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

బషీరాబాద్ బాలికల పాఠశాలలో విద్యార్థులతో జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి ఎంపీపీ కరుణ,

బషీరాబాద్, జనవరి 24 : ఆడపిల్ల.. ఇంటికి మహాలక్ష్మి అని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డి అన్నారు. ఆడపిల్ల పుడితే తల్లిదండ్రులు ఆనందపడాలన్నారు. అంతర్జాతీయ బాలికల దినో త్సవం సందర్భంగా బుధవారం బషీరాబాద్ బాలికల పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొందరు ఆడపిల్ల పుడితే భారంగా భావిస్తా రని, మగ పిల్లల కోసం ఆరాటపడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కడుపులో ఉండ గానే ఆడపిలని తెలిస్తే భ్రూణ హత్యలు జరిగేవని, ఇప్పుడు కొంతమేర మార్పు వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆడపిల్ల పుడితే కేసీఆర్ కిట్ ద్వారా రూ.13 వేలు ఆర్థిక సాయం చేయడంతో పాటు కల్యాణ లక్ష్మి కింద పెండ్లికి లక్ష రూపాయల సాయం చేసిందని గుర్తు చేశారు. పదో తరగతిలో సత్తా చాటాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హీర్యానాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, అధికా రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

బొంరాస్‌పేట, జనవరి 24 : బాలికలు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈవో రాంరెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం దుద్యాల మండలం చెట్టుపల్లితండా కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలికల చదువు సమాజానికి వెలుగని, సమాజంలో స్త్రీ పురుష అసమానతలు తగ్గాలని బాల్య వివాహాలు అరికట్టడంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపన్యాసం, వ్యాస రచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, గోపాల్, ఎస్‌వో రాధిక, పాల్గొన్నారు. బొంరాస్‌పేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ జీవనజ్యోతి, దళితవాడ పాఠశాల హెచ్‌ఎం శ్వేత, చిన్నారులు ర్యాలీ నిర్వహించారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కొడంగల్, జనవరి 24 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఉపవైద్యాధికారి రవీంద్రయా

బొంరాస్‌పేట: విజేతలతో ఎంఈవో రాంరెడ్డి, రామకృష్ణ సేవా సమితి సభ్యులు

దవ్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో కొడంగల్ లోని రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు వారి తల్లిదండ్రులు పూర్తి బాధ్యతతో పాటు ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎంఈవో రాంరెడ్డి మాట్లాడుతూ బాలికల చదువు సమాజానికి వెలుగులు నింపుతుందన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూ లించాలన్నారు. సమాజంలో స్త్రీ, పురుషుల అసమానతలు తొలగినప్పుడే సమర్థవంతమైన సమాజం నెలకొంటుందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ తెలి పారు. అనంతరం బాలికా దినోత్సవాన్ని, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌తో పాటు వెంకట్, గోపాల్ పాల్గొన్నారు

కొడంగల్: విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఉపవైద్యాధికారి రవీంద్రయాదవ్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయం

కడ్తాల్ , జనవరి 24 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తున్నదని ఆ ఫౌండేషన్ కార్యదర్శి రచ్చ శ్రీరాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సరికొండ, ఎక్వాయిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కడ్తాల్ పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో రూపొందించిన డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అద్దాల రాములు, ఫౌండేషన్ సభ్యులు రఘు, లింగం, మల్లయ్య, కొండల్, శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి

కులకచర్ల, జనవరి 24 : ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు తెలిపారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధి లోని మందిపల్ ఉన్న ఉన్నత పాఠశాలలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 317జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే ఉపాధ్యాయులకు పదో న్నతులు కల్పించి, బదిలీలు చేపట్టాలన్నారు. 9 ఏండ్లుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండ డంతో విద్యార్థులు చాలా నష్టపోతున్నారని తెలిపారు. 2018 నుంచి ఉపాధ్యాయులు బదిలీలకు నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు రాములు, సత్య నారాయణ, శ్రీశైలం, అనిల్, ఆంజనేయులు, విఠల్, శ్రీని వాస్, రామకృష్ణ, వెంకటేశ్, రాజు, సంతోశ్ పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

టీఎస్‌యూటీఎఫ్ చౌడాపూర్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి

నవాబుపేట, జనవరి25: విద్యా రంగంలో పేరుకు పోయిన సమస్యలను పరిష్క రించేందుకు పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవ స్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి పోరాటం చేస్తున్నారని పీఆర్‌టీయూ వికా రాబాద్ జిల్లా సహ అధ్యక్షుడు జి. రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మీడి యాతో మా ట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్2 నాటికి 317 జీవో బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తో చర్చ లు జరుపుతున్నామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

ముంపు నుంచి విముక్తి..!

● అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జనవరి 24: నియోజకవ ర్గంలోని పలు కాలనీల్లో వరద ముంపు సమస్య నుంచి కాలనీవాసులకు శాశ్వతంగా విముక్తి కల్పించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో పెండింగ్ పనుల మీద తన కార్యాల యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి లోని క్రిస్టవిల్లాస్ వద్ద నూతనంగా నిర్మించ నున్న స్టార్మ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులపై చర్చించామన్నారు. సాగర్ కాంప్లెక్స్ నుంచి గుర్రంగూడ అటవీ ప్రాంతం మీదుగా పాపి రెడ్డి కాలనీ కమాన్ వద్ద వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలి పారు. పాపిరెడ్డి కాలనీ దిగువ ప్రాంతం నుంచి మునగనూరు వరకు మరో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణాలు ప్రారంభించడానికి సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి నిధులు మంజూరయ్యాయని వివరించారు. అధికారులు, కాంట్రాక్టర్లతో యుద్ధప్రాతిపది కన పనులు చేయాలని, సకాలంలో పూర్త యితే చుట్టుపక్కల కాలనీవాసులకు ముంపు సమస్య నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభి స్తుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రణాళికాబ ద్ధంగా మరికొన్నింటిని పూర్తిచేస్తామని హామీ నిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌రెడ్డిన గర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ పవన్, వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చోరీ.. ఇద్దరు అరెస్ట్

బడంగ్‌పేట, జనవరి 24: జల్సాలకు అల వాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు మీర్‌పేట సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. బుధవారం మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పగటిపూట పల్సర్ బైక్‌పై తిరుగుతూ తాళం వేసిన ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్నారని తెలిపారు. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన షేక్ అమీర్ (25), బాలాపూర్ మండలం మల్లాపూర్ బాబాన గర్‌కు చెందిన షేక్ ఫిరోజ్ (25), నిజామా బాద్ జిల్లా ఆటోనగర్‌కు చెందిన అమీర్ (23)ను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేశా మని తెలిపారు. ఈనెల 13న అల్మాస్‌గూడ విశాఖనగర్‌లో జరిగిన చోరీపై మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ శ్రీనివాస్, ప్ర వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దొంగలు పట్టుబడ్డా రని చెప్పారు. ఇదివరకే నిందితులపై తెలం గాణతో పాటు మహారాష్ట్రలో 20కి పైగా కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల నుంచి రూ.6.80లక్షలు రికవరీ చేశామని.. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ఆమనగల్లు, జనవరి 24: పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలో గణతంత్ర దినోత్సవ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, వీధులు, ముఖ్య కూడలిలను మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుం దర్‌తో కలిసి చైర్మన్ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రజలందరి సహకారం అవసరమని రాంపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న పారిశుధ్యకార్మికులు, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్. కమిషనర్ శ్యామ్‌సుందర్

పునరావాస కేంద్రానికి మహిళ తరలింపు

ఆమనగల్లు, జనవరి 24 : ఆమనగల్లు పట్టణం లోని ఓ గుర్తు తెలియని మహిళను హైదరాబాద్ లోని ఓ పునరావాస కేంద్రానికి తరలించినట్లు ఆమనగల్లు ఎస్సై బలరాంనాయక్ తెలిపారు. పట్ట ణంలోని బస్టాండ్‌లో అనుమానాస్పదంగా ఉన్న మహిళను విచారించగా, తన పేరు సత్యమ్మ అని తెలిపింది. ఇతర వివరాలను వెల్లడించకపోవడంతో బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాజేం ద్రనగర్‌లోని మహిళా పునరావాస కేంద్రానికి తర లించినట్లు ఎస్సై తెలిపారు. వివరాల కోసం ఆమ నగల్లు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

ఆర్టీసీలో ఘనంగా డ్రైవర్స్‌డే

డ్రైవర్‌కు గులాబి పువ్వు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీఐ వెంకటరామయ్య

పరిగి, జనవరి 24: ఆర్టీసీ సంస్థకు డ్రైవర్లు వెన్నెముక లాంటి వారని పరిగి సీఐ వెంకట రామయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ పేర్కొన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా బుధవారం పరిగిలోని ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్ సాజిద్‌ను సీఐ వెంకటరామయ్య, డిపో మేనేజర్ కరుణశ్రీ సన్మానించారు. అంతకుముందు ఆర్టీసీ డ్రైవర్లకు వారు పుష్పాలు అందజేసి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, సమయపాలన పాటిస్తూ ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు చక్కటి పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సంస్థకు ఆదాయం పెంపొందించడంతోపాటు ఇంధన పొదుపుతో సంస్థ గౌరవ ప్రతి ష్టలను పెంపొందిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ సోమ్లు, సూప రింటెండెంట్ నర్సింగ్‌రావు, డ్రైవర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ మనందరి బాధ్యత

కుక్కలకు యాంటీ రెబీస్ వ్యాక్సినేషన్ అందిస్తున్న పశువైద్యాధికారి నోవా, పక్కన మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, జనవరి 24 : మూగజీవాల సంరక్షణ మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వెటర్నరీ ఆస్పత్రిలో జంతు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా కుక్కలకు యాంటీ రెబీస్ వాక్సిన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దవాఖానకు వచ్చిన కుక్కలకు వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పశువులు, పక్షులు, వన్యప్రాణులు తదితర వాటిని హింసించకుండా సంరక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. పలు కారణాలతో ఇప్పటికే చాలా రకాల పక్షులు, వన్యప్రాణులు కను మరుగయ్యాయని, వాటిని జంతు ప్రదర్శన శాలల్లో చూసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అనంతరం వెటర్నరీ ఏడీ డానోవా మాట్లాడుతూ.. పెంపుడు జంతువులకు సకాలంలో వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ అందించడంతో పాటు సంపూర్ణ ఆహారాన్ని అందిస్తే చాలా కాలం జీవించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30 వరకు జంతు సంరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు జంతు రక్షణ అం శంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువై ద్యులు రియాజ్ అహ్మద్, పరమేశ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

దోమ, జనవరి 24: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఏఎస్సై సూర్య నారాయణచారి సూచించారు. మండల కేం ద్రంలోని హనుమాన్ కూడలిలో బుధవారం ఆయన సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బైక్‌లు నడిపే వారు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీటుబెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం తాగా డ్రైవింగ్ చేయడం నేరమని వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ ద్వారా పంపే లింక్‌లకు స్పందించి మోసమోవద్దన్నారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరి గినా అనుమానితులు సంచరించినా 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి

మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ ఎచ్ఎస్ సైనీ

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 24: కార్పొరేట్ ప్రపంచానికనుగుణంగా విద్యా ర్థులను తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నా మని గురునానక్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సైనీ అన్నారు. బాలికల దినోత్స వాన్ని పురస్కరించుకుని గురు నానక్ విద్యాసంస్థల్లో మహిళా సాధికారత కోసం మల్టీ నేషనల్ కంపెనీ హెవీవెల్ ద్వారా డేటా అనలిస్ట్‌పై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ సెంటర్‌ను ప్రారంభించారు. భవిష్యత్‌లో కూడా మహిళా సాధికారత కోసం ప్రభుత్వ పరమైన శాఖలతో కలిసి అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్లేస్‌మెంట్ వినయ్ చోప్రాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ

షాద్‌నగర్‌రూరల్, జనవరి 24 : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణిం చాలని ఫరూఖ్‌నగర్ మండల జడ్పీ టీసీ వెంకట్రాంరెడ్డి అన్నారు. మండ లంలోని అయ్యవారిపల్లి గ్రామంలో బుధవారం ఐపీఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌ను కొత్తూరు మాజీ జడ్పీటీసీ శ్యాంసుం దర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యంతో పాటు క్రీడా నైపుణ్యం పెం పొందుతుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, రమేశ్, దామోదర్, శ్రీను, శ్రీధర్‌రెడ్డి, రాజు, రాజిరెడ్డి, ఆంజనేయులు, నరేశ్, రాజేందర్‌గౌడ్, రాజుగౌడ్, రవీందర్ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
(A Government of India Undertaking)
భారత ప్రభుత్వ రంగ సంస్థ भारत सरकार का उपक्रम
సిండికేట్ सिंडिकेट Syndicate
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, హైదరాబాద్, ఎంసిహెచ్
నం.10-3-163, 10-3-163/ఎ, ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500026. ఫోన్ నం.040-27725221/23/24/25/26

ఆవరణ కావలెను

దిగువ తెలిపిన ప్రదేశంలో బ్రాంచ్ కొరకు ప్రధానంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో, మెయిన్ రోడ్‌లో మరియు అవరసరమైన పవర్ లోడ్‌ను కలిగి, స్వాధీనతకు సిద్ధంగా ఉన్న వాణిజ్య వసతి (వాణిజ్య ఆస్తిగా నిర్మాణానికి అనుమతిని కలిగి ఉన్న ఆస్తి)ని కలిగిన యజమానుల నుండి టు-బిడ్ పద్ధతిలో ఆఫర్లు కోరబడుచున్నవి.

లొకేషన్, ప్రదేశము	కార్పెట్ ఏరియా
కడ్తాల్ (రంగారెడ్డి జిల్లా)	1900 చ.అ.ల వరకు

దరఖాస్తు ఫారమ్‌లను www.canarabank.com నుండి లేదా పైన పేర్కొన్న కార్యాలయం నుండి లేదా శాఖ నుండి పొందవచ్చు. సైట్/బిల్డింగ్ లేఅవుట్ మరియు అద్దె, లీజు కాలం మొదలైన షరతులతో పాటుగా అప్లికేషన్‌ను సీల్డ్ కవర్‌లో "కడ్తాల్ బ్రాంచ్ కోసం ప్రాంగణాల నియామకం కోసం దరఖాస్తు" అనే సూపర్‌స్క్రిప్షన్‌తో పైన పేర్కొన్న చిరునామాకు పంపాలి. దాఖలుకు చివరి తేది: 14-02-2024 మధ్యాహ్నం 3 గంటల వరకు. తదుపరి సమాచారం, సవరణలు, మార్పు చేర్పులు ఏవైనా ఉన్నచో, అవి బ్యాంక్ వెబ్‌సైట్ నందు మాత్రమే తెలియజేయబడును. బ్రోకర్లు అనుమతించబడరు.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తేది: 24-01-2024 హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్